www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఉపాధ్యాయ ఎంఎల్‌సికి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు: కావలి సమీపంలోని రేగడిచలక ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడి, అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఎంఎల్‌సి పర్వత చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ ఆరోగ్య పరిస్థితిని అపోలో హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని అపోలో హాస్పిటల్ యాజమాన్యానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఏపీజేఏసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అరవ పాల్, జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్ రావు, మరి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ బాలు, హెల్త్ ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ నాయకులు అశోక్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

హామీలను విస్మరించిన వైసిపి ప్రభుత్వం

-25వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు అంగన్‌వాడీలకు, మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు చేసిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం విస్మరించడం సరికాదని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు శుక్రవారం 25వ రోజు చేరుకుంది. నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కేంద్రం ఎదుట అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శిబిరానికి ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకబృందం విచ్చేసి ,అంగన్‌వాడీల పోరాటానికి తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు అయినా లేదన్నారు. పేరుకు చర్చలకు ఆహ్వానించామంటూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప గతంలో తాము అంగన్‌వాడీలకు చేసిన హామీల గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వానికి ప్రజాపాలన చేతకాకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారిపోయిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో అంగన్వాడీల తర్వాత ఒక్కో రంగం సమ్మెలోకి వెళుతోందని, ఈరోజు నుంచి మున్సిపల్ కార్మికులు కూడా సమ్మె చేస్తున్నారని, వారి పనిని కూడా సచివాలయ సిబ్బందితో చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇమ్మని సమ్మె చేస్తుంటే సచివాలయ సిబ్బందితో అరాచ కాలు చేయడం సరైన చర్య కాదని, సలహాదారుల మాటలు పక్కనపెట్టి, ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజశేఖర్, సహాయ కార్యదర్శి ఎం.నాగేంద్రరావు,2 డిపో అధ్యక్షులు ఎస్‌కె.మౌలాలీ, నాయకులు ఎసిఎస్‌రెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, రజనీ, నాగభూషణమ్మ, రత్నమ్మ, మల్లెమ్మ, కె.శాంతి, హారతి, సారమ్మ, కుమారి, సంపూర్ణమ్మ తదితరులు, నగర, రూరల్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–ఉలవపాడు

అంగన్వాడీల నిరవధిక సమ్మెను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అంగన్వాడీల ఆందోళన 25వ రోజుకు చేరింది. అంగన్వాడీ కేంద్రాలకు 5వ తేదీ లోపు విధుల్లో చేరండి,లేనట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ అధికారులు అంగన్‌వాడీ సెంటర్లకు అంటించిన ప్రతులను ఉలవపాడు లోని వినాయక గుడి సెంటర్ లో దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు గుడ్లూరు, ఉలవపాడు మండల అధ్యక్షులు ఎస్.కే పద్మజ, బి.మార్తమ్మ, సెక్టార్ లీడర్లు పర్రె తిరుపతమ్మ డి.రమాదేవి, పి రమణ, యు.నాగలక్ష్మి, కామాక్షమ్మ, సిఐటియు మండల కమిటీ నాయకులు కత్తి బుజ్జమ్మ, కె. శైలజ, డి వరలక్ష్మి, ప్రవీణ,గీత, ప్రభావతి, ఎస్.కె.అమీరున్నీసా, ఎస్.కె ఖాజా బి తదితరులు పాల్గొన్నారు



నెల్లూరులో



ఉలవపాడులో

కనిగిరి సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-కందుకూరు

రా...కదలిరా పేరుతో తెలుగుదేశం పార్టీ శుక్రవారం కనిగిరిలో నిర్వహించిన బహిరంగ సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంతో పాటు మిగిలిన ఐదు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. 250 కి పైగా కార్లు, 25 బస్సులు, 300కు పైగా మోటారు సైకిళ్లు, ఇంకా 50కి పైగా ఆటోలలో పార్టీ శ్రేణులు బహిరంగ సభలో పాల్గొనేందుకు బయలుదేరారు. ముందుగా అందరూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని, జై తెలుగుదేశం, ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు కందుకూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

వధూవరులకు 'ఇంటూరి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు పట్టణం మాగుంట లేఅవుట్ లో గల అనిల్ గార్డెన్స్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్న కుమారుడు రాకేష్, జయశ్రీ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం పాల్గొన్నారు..



ఆశీర్వదిస్తున్న ఇంటూరి

మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

-చిరుద్యోగులపై చిన్నచూపు తగదు
-పొర్లుదండాలతో వినూత్న నిరసన
-11వ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయాలని 11 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, చిరుద్యోగుల పట్ల ఈ ప్రభుత్వానికి చిన్నచూపు చూడటం సరికాదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం గ్రామ పొలిమేర దేవత "ఇరుగాలమ్మ తల్లి" దేవాలయంలో మున్సిపల్ కార్మికులు పొర్లు దండాలు చేసి వైసిపి ప్రభుత్వానికి వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేసే బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం ఇరుగాలమ్మ గుడి సెంటర్ నుంచి మూలపేట, కోటమిట్ట మీదుగా పాత మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యలో ఆటో యూనియన్ నాయకులు మున్సిపల్ కార్మికులు చేపట్టిన ర్యాలీలో పాల్గొని వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటానికి ఆటో యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, యూనియన్ అధ్యక్షురాలు కామాక్షమ్మ, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. దళితులు, గిరిజనులు బలహీన వర్గాలకు చెందిన కార్మికుల పట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేసిన మున్సిపల్ కార్మికులు పట్ల మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి కార్మికులను పర్మినెంట్ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకి సమ్మె ఉదతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి సూర్య నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, సునీల్, సుజాతమ్మ, సుబ్బు, షబ్బీర్, కిరణ్, మహేష్, వంశీ, వజ్రమ్మ, సలోమి, నాగేశ్వరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి–గుడ్లూరు అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయడంలో జగన్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. గుడ్లూరు లోని మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైఎస్సార్ పెంచిన కానుక పంపిణీ సదస్సులో శుక్రవారం ప్రసంగించారు. ఎంపీడీఓ రాజశేఖర్ సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పద్మజ, జెడ్‌పిటిసి సభ్యులు బాపురెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పనిచేస్తే అభివృద్ధి


ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే మన సంస్థ అభివద్ధి చెందుతుందని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలు అందించాలని అధికారులను కోరారు. ఈ సంస్థ మనది అని ప్రతి ఉద్యోగి అనుకున్నప్పుడే సంస్థ మనుగడ సాధిస్తుందన్నారు. శుక్రవారం విద్యుత్ భవన్ లోని స్కాడా బిల్డింగ్ లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీరు వి.విజయన్ నెల్లూరు టౌన్ డివిజన్, రూరల్ డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఇ. మాట్లాడుతూ అధికారి కాని, ఓఅండ్ ఎం సిబ్బంది పనిచేస్తున్నదీ లేనిది మూడు విషయాలను పరిశీలిస్తే అర్ధమవుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పగటిపూట వీధిలైట్లు వెలగరాదని, విద్యుత్ తీగలు వేలాడకూడదని, విద్యుత్ స్తంభాలకు క్రీపర్స్ అల్లుకుని ఉండకూడదు. ఈ మూడు విషయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. విద్యుత్‌కు సంబంధించి ఏ సేవల కైన వినియోగదారులు వాట్సప్ నెంబర్ 9133331912 కు వాట్సప్ చేయొచ్చని తెలిపారు. వినియోగదారులందరు ఈ నెంబర్ ను నోట్ చేసుకోవాలని తెలిపారు. వినియోగదారునికి సంతప్తి కర సేవలే మన విద్యుత్ సంస్థ లక్ష్యం అని ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి అధికారి వారి జ్యూరీడక్షన్ లో వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సంవత్సరం ను ప్రమాద రహిత సంవత్సరం గా చేయాలని తెలిపారు. వినియోగదారులకు సత్వర సేవలందించడంపై క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. విధులు నిర్వహణలో అలసత్యం చూపే అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనకాడబోనని స్పష్టం చేశారు. రాబోవు వేసవి కాలానికి నిరంతర మెరుగైన విద్యుత్ కు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ఆకురాతి అశోక్, శ్రీధర్, మధు సూధన్ రెడ్డి, భాను నాయక్, సురేంద్ర, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ నాగమణి శ్రీలత, సుబ్బారావు, ఏడుకొండలు అసిస్టెంట్ ఇంజినీర్స్, జూనియర్ ఇంజినీర్స్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఇ

సంపూర్ణంగా హామీలు అమలు చేసిన సిఎం

ప్రజాశక్తి- నెల్లూర్లు: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం లో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించగా, కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ అనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ అర్హత ఉండి ఏ ఒక్కరూ కూడా సంక్షేమ పథకాలు అందకుండా ఉండకూడదని, వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలని ఏడాదికి రెండుసార్లు నగదును లబ్ధిదారుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేస్తున్నట్లు చెప్పారు. ఏ పథకం అందని వారు కూడా అర్హత ఉంటే సచివాలయాలను సంప్రదిస్తే చాలని, వారికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. ద్వైవార్షిక నగదు మంజూరులో భాగంగా జిల్లాలో వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని సుమారు 12 ,218 మంది లబ్ధిదారులకు రూ.6,06,26,208 నగదును ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సాంకేతిక కారణాలతో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులను ఏడాదికి రెండుసార్లు గుర్తించి, సచివాలయాల ద్వారా ఆరు దశల నిర్ధారణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, హ్యాండ్లూమ్స్ ఏడి ఆనంద కుమార్, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఆనం అరుణమ్మ

రోడ్డు ప్రమాదాల నివారణపై శిక్షణ

ప్రజాశక్తి -ఉలవపాడు:

జాతీయ రహదారుల లో రోడ్డు ప్రమాదాల ప్రాంతాలలో పోలీసులకు ప్రాథమిక చికిత్స పై శిక్షణ ఇవ్వాలని గుంటూరు పోలీస్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పాలరాజు తెలిపారు. శుక్రవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఆయన రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో పాలరాజు మాట్లాడుతూ జాతీయ రహదారులపై పలుచోట్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తన దష్టికి వచ్చిందని పేర్కొన్నారు. దీనికి నివారణకు రోడ్డు ప్రమాదాల జోనులో పోలీసులకు ప్రథమ చికిత్సశిక్షణ ఇస్తే. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి సమాచారం పోలీసులకు వస్తుందని దాంతో పోలీసులకు ప్రథమ చికిత్స తెలి తెలిస్తే రక్తం గడ్డ కట్టకుండా కట్టుకట్టడం వైద్యశాల పంపడం కార్యక్రమాలు చేస్తారని ఉద్దేశంతో పోలీసులకు ప్రాథమిక చికిత్స పై శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు సిఐ, ఎస్.కె నఫీజ్ బాషా, ఉలవపాడు ఎస్ఐ బాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి-కందుకూరు: మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీసు శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫలితాలలో టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన పోలినేనిపాలానికి చెందిన ఎన్ ఏడుకొండలకు ఎంపికైనారు. కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఏడుకొండలకి ఆత్మీయ సన్మానం శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి పట్టుదల కషి ఆశయం ఉండటం కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా అపజయం కలిగినప్పుడు నిరాశ చెందకుండా మొక్కవోని దీక్షతో కష్టపడి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చిన ఏడుకొండలని అభినందించారు. విద్యార్థిని విద్యార్థులకు ఏడుకొండలు స్ఫూర్తిగా తీసుకొని అందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సన్మాన గ్రహీత పట్టు వదలని విక్రమార్కుడు కష్టంలో ఇష్టాన్ని ఎంచుకొని చదువు మీద దృష్టి పెట్టి అపజయాన్ని విజయముగా మలచుకున్న ఏడుకొండలు మాట్లాడుతూ నేను కూడా 8 నుంచి 10వ తరగతి వరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంటర్మీడియట్ విద్య టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చదువుకొని కష్టం విలువ తెలుసుకొని ఈ విజయాన్ని సాధించానన్నారు. కళాశాల పిడి టి సుబ్బారావు అధ్యాపకులు మస్తాన్‌వలీ, ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఖాసీరత్నం, ఉష, బాబురావు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏడుకొండలకు ఆత్మీయ సన్మానం చేశారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం.

ప్రజాశక్తి-పొదలకూరు

పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సమస్యలు, లైఫ్ సర్టిఫికెట్లు మంజూరు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ పెన్షనర్లు పి. సోమా నాయుడు, ఎన్.లక్ష్మీ నారాయణ, షేక్ మస్తాన్ సాహెబ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆ శాఖ గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్, అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, సెక్రటరీ కదిరి లక్ష్మీ నారాయణ, జాయింట్ సెక్రటరీ జి.నారాయణ రెడ్డి, ట్రెజరర్ యు.మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-పొదలకూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడతల వారిగా పింఛన్లు పెంచుతామన్నారు.. చెప్పినట్లే రూ.3వేలు పెంచి మాట నిలబెట్టుకున్నారని, వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమం పరుగులు పెడుతుందని పొదలకూరు మూడవ వార్డు మెంబర్ జయ మూర్తి రెడ్డి, వైసిపి నాయకులు హేమంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక యాదవ వీధిలో లో వారు వాలంటీర్లతో కలిసి పెరిగిన పింఛన్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్‌కు, మంత్రి కాకాణి కతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లాల సబ్ జూనియర్ తైక్వాండో బాల బాలికల పోటీలు ఈనెల 7వ తేదీ మార్కాపురం లోని రాక్వెల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తైక్వాండో జిల్లా కార్యదర్శి మాస్టర్ ఎస్.కె అబ్దుల్ సలాం తెలిపారు. సబ్ జూనియర్ జిల్లా స్థాయి పోటీలలో క్రీడాకారులందరూ పాల్గొనాలని ఓ ప్రకటనలో తెలియచేశారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఏడవ తేదీ ఉదయం 9 గంటలకి హాజరవల్సిందిగా తెలిపారు. ఈ పోటీలలో పథకం సాధించిన క్రీడాకారులు ఈనెల 20,21 తేదీలలో నంద్యాలలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.




సరుకులు అందజేస్తున్న దృశ్యం

రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4 సంవత్సరముల నుంచి నిరుపేదలకు, వితంతవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెలా 1వ తేదీకి ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ కె. ఇడ్వర్డ్ మాట్లాడుతూ పేదవారికి ఆకలి తీర్చేదిశగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రటరీ షంషిర్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజాశక్తి-పొదలకూరు

పొదలకూరు మండలంలో రెండవ రోజు శుక్రవారం విజయవంతంగా %దీూా% సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు .రాష్ట్ర కార్యదర్శి ఊట్ల రఘు ఆధ్వర్యంలో నావూరు, అయ్యగారి పాలెం, అమ్మగారి పాలెం, తాటిపర్తి, తదితర పాఠశాలను సందర్శించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ ఉన్నందు వలన ఉపాధ్యాయు లందరూ ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సెక్రటరీ టీవీ కష్ణయ్య ,ఓపిఎస్ సాధన కన్వీనర్ షేక్ ఖాజా రహమతుల్లా ,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల కష్ణయ్య , పొదలకూరు మండల గౌరవాధ్యక్షులు షేక్ గౌస్ బాషా ,అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు హజరత్తయ్య,కలువాయి శీనయ్య , పొదలకూరు మండల సభ్యులు బ్రహ్మయ్య , మహేంద్ర కుమార్ ,గంగాధర్ , మోహన్ మురళి ,వెంకట రమణయ్య పాల్గొన్నారు. సాదరంగా ఆహ్వానించిన పొదలకూరు మండలం ఉపాధ్యాయులకు %దీూా% తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 24వ మున్సిపల్ కార్పొరేటర్ డివిజన్లో శుక్రవారం లినెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో జనవరి 1వ నుంచి రూ.3 వేలకు పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా క్రీడాకారులో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రోత్సాహకరంగా తోడ్పాటు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడదాం ఆంధ్రాలో విజేతులైన క్రీడాకారులకు 24 డివిజన్ ఇన్‌ఛార్జిలు నీళ్ల సునీల్ యాదవ్, ఉడత మురళి యాదవ్, ఇసనాక సురేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేశారు. 24వ డివిజన్లోని కల్లూరుపల్లి శ్రీలంక కాలనీ 3వ సచివాలయంలో కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఖాదర్ బాషా, కత్తి వినోద్, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

'మానుగుంట'కు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి బందావనం వైసిపి నాయకుడు చనమాల కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. కందుకూరు పట్టణ వైసిపి కమిటీలో జనరల్ సెక్రటరీగా నియమించినందులకు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి కోటేశ్వరరావునీ అభినందించి పార్టీ పదవుల వలన మీపై బాధ్యతలు మరింతగా పెరుగుతాయని అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే నీ కలిసిన వారిలో జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, స్కందపురి జనార్ధన స్వామి ఆలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం , సీనియర్ నాయకులు కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా ఉన్నారు.



పూల బొకె అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న నాయకులు

కార్మికుల పై మొండి వైఖరి విడనాడాలి

ప్రజాశక్తి-కందుకూరు

మూడ్రోజుల నుంచి జరుగుతోన్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటిస్ వచ్చినాక మూడు దఫాలు చర్చలకు పిలిపించి సంఘాలు పెట్టిన ప్రతిపాదనలను తిరస్కరించి ప్రభుత్వం కార్మికులకు సానుకూ లంగా లేకుండా సమ్మె విరమించాలని లేనిపక్షంలో కార్మికులపై తగు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించిదన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనైనా అమలు చేయాలని యూనియన్‌లు కోరినప్పటికీ వాటిని దాటవేసే వైఖరి తప్ప పరిష్కరించే మార్గం చూపడం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటిదాస్ మాట్లాడుతూ కార్మికులకు కల్పించాల్సినటు వంటి పని భద్రత, కనీస వేతన చట్టం, వారికి రావలసినటువంటి హక్కులు వాటి కోసమే తప్ప సమ్మె చేస్తుంది గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మహేంద్ర, రమేష్, దార్ల శేషమ్మ ,ఎద్దు కొండమ్మ, ప్రభాకర్, ప్రవీణ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు


పింఛన్‌కోసం వృద్ధుల పడిగాపులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని రామాపురం సచివాలయంలో శుక్రవారం 11 గంటలు కావస్తున్నా తలుపులు తెరుచుకోలేదు. ఫలితంగా సామాజిక పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు, వికలాంగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే లబ్ధిదారులు ఎదురు చూపులకే పరిమితం అయ్యారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేశారు. కానీ ఉద్యోగులు చేస్తున్న అలసత్వం వల్ల విధులపై నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉదయం 10 గంటలకు సచివాలయానికి సిబ్బంది హాజరై బయోమెట్రిక్ వేయాల్సి ఉంది. కానీ 11:00 కావస్తున్నా కూడా తలుపులు తెరుచుకోకపోవడంతో వృద్ధులు వికలాంగులతో పాటు గ్రామస్తులు కూడా అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ వివరణ కోరగా మా బాధలు మాకే తెలుసు ముఖ్యమంత్రికే తెలుసు.. ప్రజలకు ఏం తెలుసు.. మాకు ఇచ్చే వేతనాలకు మేము చేసే పనికి సంబంధం లేదు.. మా ఇష్టం వచ్చినప్పుడు తలుపులు తీస్తాం.. అప్పటిదాకా ఉంటే ఉండండి లేకపోతే వెళ్లండి.. మేము చేసేదేమీ లేదు.. అంటూ సదరు అధికారి ఇచ్చిన వివరణ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఉదంతంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని ప్రతీ రైతు సమస్యను తొందరగా పరిష్కరించాలని తహశీల్దార్ సుధాకర్ బాబును మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు కోరారు. శుక్రవారం సింగారెడ్డి పల్లెలోని సచివాలయంలో పలు రైతులతో కలిసి తహశీల్దారును కలిశారు. సొసైటీ అధ్యక్షుడు తిరుపాలు, మాజీ సర్పంచ్ పానెం చంద్రమౌళి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రెటరీ ముద్దుకృష్ణమరాజు, సీనియర్ వైసిపి నాయకులు తిరుపతయ్య, అబ్బిరెడ్డి ఉన్నారు.

నిత్యావసరాలు అందజేత



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తల్లీ లేదా తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరూ లేని విద్యార్థులకు సాహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. సంక్రాంతి కానుకగా ఒక్కో విద్యార్థికి రూ.1500 విలువచేసే నిత్యావసర సరుకులను మండలంలోని రెండు వందల మంది పైగా విద్యార్థులకు అందించనున్నారు. కార్యక్రమంలో సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడవల నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి లేదా తండ్రి లేదా తల్లిదండ్రులు ఇద్దరూ లేని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం సాహో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామని, ఈ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి జీవితాలలో స్థిరపడే వరకు సహాయ సహకారాలు అందిస్తామని, వారు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి సంక్రాంతి కానుకను అందజేస్తున్నామన్నారు. మండలంలోని మిగిలిన పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు శనివారం పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ ధనలక్ష్మి, మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శాంతి, మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరాజు, విశ్రాంత ఎంఇఓ జన్నా సత్యనారాయణ, మాజీ మండలాధ్యక్షుడు కటారి రమణయ్య, కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, సాహో ఫౌండేషన్ సభ్యులు సునీల్, కర్నాటి రమణయ్య, కలిశెట్టి రాజేంద్రకుమార్, గంగాధర్, దువ్వూరు రవికుమార్, సుధాకర్, చెవుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'



ప్రజాశక్తి-అల్లూరు : విశ్వనాధరావుపేట-1, 2 పంచాయతీలకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు శుక్రవారం విశ్వనాధరావుపేట జిల్లా ప్రజా పరిషత్ బాలుర, బాలికల క్రీడా మైదానంలో సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు సర్పంచ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండూరి మంజుల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పెంట్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

'వీరేంద్ర' జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలను శుక్రవారం కొరుటూరు గ్రామంలోని ఆయన నివాసం వద్ద టిడిపి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలోని నాయకులు, అభిమానులు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి, కేక్ కట్‌చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ గులాం, ఈదూరు చెన్నయ్య, షేక్ రఫీ, ఎన్ వి రమణయ్య, ఈదూరు వినోద్, బొద్దుకూరు సుధాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బంగారు కాసులదండ అపహరణ

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వంగల్లు గ్రామంలో భీమేశ్వర స్వామి ఆలయానికి చెందిన 82 గ్రాముల పురాతన బంగారు కాసుల దండ మాయమైన విషయం వెలుగులోకి వచ్చింది. త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆలయ ఇఒ వరప్రసాద్ బ్యాంకు లాకర్ తెరిచి నగలు చూడగా అందులో 82 గ్రాముల బంగారు కాసుల దండ కనిపించకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఇఒ వరప్రసాద్ ఆలయ చైర్మన్ రఘురామయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆలయ చైర్మన్ రఘురామయ్య దేవాదాయ శాఖ సహాయ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చైతన్య ఆలయంలో విచారణ చేపట్టారు. ఆలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి ఆలయ ఇఒను విచారణ చేశారు. విచారణ అనంతరం రిపోర్టును పైఅధికారులకు సమర్పిస్తామని ఇన్‌స్పెక్టర్ చైతన్య తెలిపారు.

దుప్పట్లు పంపిణీ



ప్రజాశక్తి-అల్లూరు : మన్‌మాల్ జైన్ వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేష్ జైన్ సహకారంతో చిరావుల శ్రీనివాసులు శుక్రవారం బిట్రగుంట పోలీస్ స్టేషన్ నందు ఆయుష్ వైద్య అధికారులు కోర చంద్రశేఖర్, కావలి ఆయుష్ డాక్టర్ రాజగోపాల్ ఎస్‌ఐ సుధాకర్ హెడ్ కానిస్టేబుల్ విజయ ప్రకాష్ చేతుల మీదుగా దివ్యాంగులకు, పేదలకు, కుష్టువ్యాధిగ్రస్తులకు దుప్పట్లను, రోగ నిరోధక ఔషధం ముందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నెల్లూరు నుండి బిట్రగుంటకు రాజేష్ జైన్ వచ్చి బిట్రగుంట పేదలకు దివ్యాంగులకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు.

లింగనిర్ధారణకు పాల్పడితే చర్యలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డి.సి.పి. ఎన్.డి.టి జిల్లా ప్రోగ్రాం అధికారులు బి.శ్రీనివాస రావు, డిఐఎంఒ, కనక రత్నం డిప్యూటీ.డిఎంహెచ్‌ఒ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బివిఎస్‌ఆర్ హాస్పిటల్, కెకెఆర్ హాస్పిటల్, అభిరామ్ హాస్పిటల్, నిత్య డయాగ్నొస్టిక్స్ స్కాన్, గవర్నమెంట్ హాస్పిటల్ (డిహెచ్) స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న రికార్డులు నిశితంగా పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో డిఇఎంఒ సిబ్బంది, డాక్టర్ మేకపాటి దీప్తి ఉన్నారు.

ఔషధ మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల పరిధిలోని డిసిపల్లిలో నేషనల్ మెడిషన్ ప్లాంట్ బోర్డు సహకారంతో ఫస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలోని సుప్రజాకు సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు 30వేల మొక్కలు పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : గర్భిణులకు, బాలింతలకు ఇవ్వాల్సిన వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషకాహార కిట్లను గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మప్రియలు శుక్రవారం అందజేసినట్లు ఎంపిడిఒ శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో కోవూరు ప్రాజెక్టు సిడిపిఒ జ్యోతి, సూపర్‌వైజర్ పద్మ, రాణి, తదితరులున్నారు.

డిఆర్‌ఎంకు వినతి

ప్రజాశక్తి-కోవూరు : అధికారులు కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని పడుగుపాడు రైల్వే కాంట్రాక్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదండ రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికుమార్లు విజయవాడలోని డిఆర్‌ఎం కార్యాలయంలో డిఆర్‌ఎం నరేంద్ర వర్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు ఎం.వెంకటేశ్వర్లు, నాగరాజు, జయరామ్, తదితరులున్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె


సీతారామపురంలో..


అనంతసాగరంలో అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి-సీతారామపురం : వైసిపి ప్రభుత్వానికి అంగన్‌వాడీ కార్యకర్తల గోడు పట్టడం లేదని మండల సిఐటియు నాయకులు కోడె రమణయ్య విరుచుకుపడ్డారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతియుతంగా వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దీక్షలు చేస్తుంటే వైసిపి నాయకులు బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిడిపిఒ అంగన్‌వాడీ కార్యకర్తలను బెదిరించి లంచాలు డిమాండ్ చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బాధిత అంగన్‌వాడీ కార్యకర్తలందరూ యూనియన్ ద్వారా లంచాల భాగోతాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గత ఎన్నికలలో సిఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతున్నామే గానీ గొంతెమ్మ కోరికలను కోరడం లేదన్నారు. 24 రోజులుగా కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. ఇకనైనా తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, మమత, ఝాన్సీ రాణి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 25రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని, దాంతో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబీ రాణి, సుబ్బరావమ్మ విజయవాడలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనుద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచి గ్రాడ్యూటీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, మర్రిపాడు ఆవాజ్ మండల కార్యదర్శి రహమతుల్లా, ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, భాగ్యమ్మ వెంకట సుబ్బమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ 25 రోజులుగా అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనికరం లేకుండా వ్యవహరించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడడం చాలా దారుణమన్నారు. ఇటువంటి బెదిరింపులకు అంగన్‌వాడీలు బెదిరిపోరని సమస్యలు పరిష్కరించేంత వరకూ ఈ నిరవధిక సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ నాయకులు టి.రఘురామమ్మ, సుభాషిణి, విజయలత, వజ్రమ్మ, పెంచలమ్మ, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారంకు 25వ రోజు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్ షేక్ రజియా మాట్లాడుతూ సిఎం మొండి వైఖరి మానుకొని అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు పెంచాలన్నారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. సిఎం కనీసం జిఒ అయినా విడుదల చేసిన స్కూల్‌కు జాయిన్ అవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీల డిమాండ్స్ నెరవేరేంత వరకూ సమ్మె విరమించబోమని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా వెనకాడబోమని జిల్లా అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సుజాతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 25వ రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన బాటపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుజాతమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతుంటే ఈ పాలకులకూ పట్టదా అని ప్రశ్నించారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె.చాన్‌బాషా, అంగన్‌వాడీ వర్కర్ల నాయకులు శారదమ్మ, గీతాదేవి, మస్తానమ్మ, స్వర్ణమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఇందుకూరుపేటలో..


ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో గత25 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరవధిక సమ్మెలో చేపడుతున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేయడంతో ఆయన కారుకు అడ్డంగా వచ్చి వారి సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, హెల్పర్లున్నారు.


ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్లతో చేపట్టే సమ్మెపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడాలని సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటి నాయకులు కాకు వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల చాంద్ బేగం, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య రాష్ట్రంగా 'ఏపి'



ప్రజాశక్తి-సీతారామపురం : సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఉంచడానికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సింగారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు చేస్తున్న వైద్య సేవలపై ఆరాదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు ధనవంతులతో సమానంగా వైద్య సేవలు పొందేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు తిరుపాలు, తహశీల్దార్ సుధాకర్‌బాబు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ భార్గవి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, సర్పంచులు దుర్గయ్య యాదవ్, దుర్గం సంపూర్ణ, వైద్యాధికారిణి ఎ.స్వప్న, జెసిఎస్ కన్వీనర్ బాలినేని మావయ్య, జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు, అధికారులు పాల్గొన్నారు.

తక్షణమే సాగునీరు ఇవ్వాలి



ప్రజాశక్తి-జలదంకి : కావలి కాలువ చివరి పొలాల వరకు ఆరుతడి పంటలకు తక్షణం సాగునీరు ఇవ్వాలని వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాలాద్రి, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి రావి మాధవ, సిపిఎం జలదంకి గ్రామ కార్యదర్శి ఎం ఆంథోనీ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సురే చెంచురెడ్డి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు.

బొల్లినేనిపై విమర్శలు తగవు



ప్రజాశక్తి-కలిగిరి : వైసిపి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని రామారావుపై అవాకులు చవాకులు మాట్లాడారని ఆయనను విమర్శించే స్థాయి ఉందా అని టిడిపి నేతలు ప్రశ్నించారు. శుక్రవారం కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, మండల జనసేన అధ్యక్షులు బండారు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రావులకోళ్ల సర్పంచ్ పూసాల వెంగపనాయుడు, ఊస మాల్యాద్రి, రాంబాబు, వేణు, స్వర్ణ కొండయ్య, దిలీఫ్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డిపల్లిలో గ్రామసభ

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సంగారెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలో ఇటీవల జరిగిన భూ రీసర్వేపై శుక్రవారం గ్రామసచివాలయంలో రైతులతో గ్రామసభ నిర్వహించామని తహశీల్దార్ ఎంవి కె.సుధాకర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల గ్రామాలలో భూ రీసర్వే జరిగిందని దానిపై నిర్వహించిన గ్రామసభలో రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీకాంత్, విఆర్ఒ వంశీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొర్లుదండాలతో మున్సిపల్ కార్మికుల నిరసన


ఆత్మకూరులో పొర్లుదండాలు పెడుతున్న కార్మికులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం ఇప్పటికి 11 రోజులు కావస్తున్నా వారికి ఎలాంటి పరిష్కారం చేయకపోవడం బాధాకరంగా ఉందని మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం 11వ రోజుకు చేరిన సమ్మెలో మున్సిపల్ కార్మికులు పొర్లుదండాలు పెడుతూ వినూత్న నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు డేవిడ్‌రాజు, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, రూబిన్, చిన్న బాబు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని పాదయాత్రలో చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం దాటినా ఇంతవరకు ఆ హామీని నెరవేర్చలేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తురక శీనయ్య, బిడదల మహేష్, క్రాంతి, బాబు, రమేష్, షానువాజ్, మహిళా నాయకులు చిన్నమ్మ, రాజేశ్వరి, అనిత కార్మికులున్నారు.

వ్యవసాయ కళాశాలలో 'ఫ్రెషర్స్ డే'



ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపీకృష్ణ సభాధ్యక్షతనాతో ముఖ్య అతిథుల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యా యి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఉదయగిరి సివిల్ కోర్టు జడ్జి జె.అంజయ్య సిఐ వి.గిరిబాబు విచ్చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులవిందుగా జరిగాయి. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం : మేకపాటి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారని, ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మండలంలోని బట్టేపాడు, అప్పారావుపాళెం పంచాయతీల పరిధిలో సుమారు 1000 ఎకరాలకు సాగునీరందించే యేటి కాలువ పూడికతీత పనుల కోసం ఆయా గ్రామాల ప్రజాప్రజాతినిధులు, నాయకులు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దాంతో స్పందించిన ఎంఎల్ఎ యేటికాలువ పూడికతీత పనులను సొంత నిధులతో చేయించి ఆ పనుల కోసం వెచ్చించిన రూ.1.25లక్షల నగదు చెక్కును శుక్రవారం ఆత్మకూరులో జరిగిన వైఎస్ఆర్ పింఛన్ల పెంపు ఉత్సవంలో అందజేశారు. సుమారు 400మంది రైతులకు సంబంధించి 1000 ఎకరాల పొలాలకు సాగునీటిని అందించే ఏటి కాలువ పూడికతీత విషయం తమ దృష్టికి రావడంతో స్వంత నిధులతో పూర్తి చేయించామన్నారు.

7న జెవివి చెకుముకి పోటీలు

ప్రజాశక్తి-కావలి

జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి చెకుముకి పోటీ పరీక్షలు ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ పోటీల్లో దాదాపు జిల్లా మొత్తం మీద 50 టీములు పాల్గొంటాయన్నారు. ఒక్కొక్క టీములో ముగ్గురు విద్యార్థులు చొప్పున 150మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విజేతలైన విద్యార్థులను ఫిబ్రవరిలో విజయవాడలో జరిగే రాష్ట్ర చెకుముకి పోటీలకు పంపుతామన్నారు. కావున పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

ఈవిఎంలపై అవగాహన


ప్రజాశక్తి-కావలి

ఈవిఎంలకు సంబంధించి అవగాహనా సదస్సును శుక్రవారం కావలి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సునకు స్థానికంగా ఉన్న ఓటర్లు, అన్ని పిఎస్‌లకు సంబంధించిన బి.ఎల్.ఒ.లను ఉద్దేశించి కావలి, రెవెన్యూ డివిజనల్ అధికారి వి.కె.శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, ఈవిఎంలపై అవగాహన కల్పించినారు.

పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేశారని, ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూ వారు మరింత ప్రగతి సాధించేలా చర్యలు తీసుకున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆత్మకూరు రూరల్, మున్సిపల్ పరిధిలో వైఎస్ఆర్ పింఛన్ కానుక పెంపు ఉత్సవంలో ఎంఎల్ఎ మేకపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంఎల్ఎకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు పింఛను లబ్ధిదారులకు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎంఎల్ఎ మేకపాటి పింఛను కానుకను అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రతి సామాజికవర్గానికి ఆర్థికంగా అభివృద్ధి చేశారని, సంక్షేమ పథకాల ద్వారా వారిని ప్రోత్సహించారని వివరించారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల కోసం పింఛను నగదును ప్రతి సంవత్సరం రూ.250పెంచుతూ ఈ సంవత్సరం రూ.3వేలు అందచేస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మధులత, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్‌చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, కౌన్సిలర్లు రమాదేవి, తిరుపతమ్మ, నౌషాద్ బేగం, కామాక్షయ్య నాయుడు, మహబూబ్‌బాషా, పడమేకల పెంచలయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు ఐవి రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, చిన్నపరెడ్డి, సయ్యద్ జమీర్, రహీం, తదితరులు పాల్గొన్నారు.


పింఛన్ అందజేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

ప్రజాశక్తి-కొడవలూరు : పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేసిన వారు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లేనని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు స్పష్టం చేశారు. మండలంలోని నార్త్ రాజుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో కొడవలూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం వైద్యాధికారి ఎం రామకృష్ణ, ఎంఇఒ జి వసంతకుమారి పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు : భూ హక్కు – భూ సర్వే కింద రైతులకు సంబంధించిన పొలాలను సర్వే చేసినట్లు, వాటికి సంబంధించి ఏమైనా రైతులకు సందేహాలు ఉంటే సంబంధిత విఆర్ఒను సంప్రదించాలని తహశీల్దార్ ఎం.పద్మజ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులురెడ్డి, విఆర్ఒ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్ పలు సూచనలు చేశారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 637 / 2019

M/s. Corporation Bank, Nellore Branch, Rep.by its Chief Manager, Brindavanam, Nellore, SPSR Nellore District. - Plaintiff

Vs

P. Dayanandam - Defendant

Notice to Defendant

P.Dayanandam, S/o **Rajachari,** Residing at : D.No. 19-1-346, Rajendra Nagar, Near Mahalakshmi Temple, Kukkala Gunta, Nellore City. SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే5-2-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1257 / 2021

M/s. Central Bank of India, Brindavanam Branch, Nellore, Rep.by its Chief Manager, Nellore Town, SPSR Nellore District. - Plaintiff

Vs

Chandrika Tirumuru - Defendant

Notice to Defendant

Chandrika Tirumuru, W/o **Balagangadara Chaitanya,** D.No. 1/120, Brindavanam, Bogole, Bitragunta - 524142. SPSR Nellore District. Another address is D.No.11-1-189/60, 3rd street, Santhi Nagar, Kovur, SPSR Nellore-524137.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే5-2-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 760 / 2022

M/s. State Bank of India, Branch office at Fathekhanpeta, Nellore, Rep.by its Branch Manager, Nellore - Plaintiff

Vs

Miriyam Venkata Krishnaiah - Defendant

Notice to Defendant

Miriyam Venkata Krishnaiah, S/o **Venku Reddy,** Chavadi Street, Vidavaluru, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే5-2-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.పెంచలయ్య, B.Com., B.L.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 683 / 2021

M/s. State Bank of India, Branch Manage having its office at Narukur, Rep.by its Branch Manager, Narukur, Nellore District. - Plaintiff

Vs

Bandi Ramadevi - Defendant

Notice to Defendant

Bandi Ramadevi, W/o **Chenchu Reddy,** Flat No.501, Medikonda Apartment, 5th Lane, Ramji Nagar, Near Children Park, Nellore City.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-1-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.పెంచలయ్య, B.Com., B.L.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.



20వ డివిజన్లో వై ఏపీ నీడ్స్ జగన్

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేటర్ డివిజన్లో శుక్రవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో డివిజన్ ఇన్‌ఛార్జీలు తాళ్లూరి సురేష్ బాబు, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా సంక్షేమ అభివద్ధి కోసం ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాల జాబితా పట్టికను డివిజన్ ఇన్‌ఛార్జీలు తాళ్లూరి సురేష్ బాబు రావు శ్రీనివాసరావులతో కలిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు దువ్వూరు భాస్కర్ రెడ్డి, కన్వీనర్స్ చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, షేక్ రసూల్, రాజా, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

తొమ్మిది స్వచ్ఛంద సంస్థలు కలిసి నూతన ట్రస్టు ఆరంబానికి శ్రీకారం చుట్టారు. అనాథ శరణాలయం నిర్మించుటకు నెల్లూరు పరిసర ప్రాంతంలో స్థలం కేటాయించాలని శుక్రవారం కలెక్టర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలవడం జరిగింది. అందుకు కలెక్టర్ హరినారాయణ్ సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా ట్రస్టు ప్రతినిధి డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది అనాథలు, అభాగ్యులు ఉండడం ఎంతో బాధాకరం. అటువంటి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో ట్రస్టు ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లైఫ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బి.రాయ్ జెసన్, కె.మురళీమోహన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం 10.00 గంటలకు వద్ధులకు, వితంతువులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెరిగిన రూ.3వేల పింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పెంచిన పింఛన్ ను లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. ఎంపీపీ,జెడ్పిటీసీ, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కో -ఆప్షన్ మెంబర్, మండల జేసీఎస్ కన్వీనర్, మండలంలోని వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పింఛన్ లబ్ధిదారులు అందురూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల అధ్యక్షులు పరిటాల వీరా స్వామి తెలియజేశారు.

రూ.50 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:



సాయం అందజేస్తున్న దృశ్యం

మదరాసా ఈ మునర్వా సంస్థకి శుక్రవారం జనసేన నాయకులు జానీ బాయ్ 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిర్వహణకు ప్రతినెలా పదివేల రూపాయల లెక్కన ఒక సంవత్సరం పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు. నెల్లూరు రూరల్ పొదలకూరు రోడ్డు,ప్రగతి నగర్ లో గల మదరసా ఈ మనర్వా సంస్థకు 2019 నుంచి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందలేదని ప్రభుత్వానికి బాధ్యతను గుర్తు చేస్తూ ఈ ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు జానీ బాయ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనసేన నాయకులు కిషోర్ ద్వారా సమాచారం తెలుసుకున్నాను.ముస్లింలకు అందాల్సిన ఏ ఆర్థిక సహాయం కూడా ఈ జగన్ ప్రభుత్వంలో అందలేదన్నారు.2019 జగన్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి నుంచి మదరసాల నిర్వహణకు అవసరం ఆర్థిక సహాయాన్ని,మిడ్ డే మీల్స్ ను ఆపివేయడం జరిగింది.వాటి గురించి పలుమార్లు కలెక్టర్, డిఇఒలకు తాడేపల్లి కార్యాలయం కి తెలిపినప్పటికీ ప్రభుత్వం వాటిపై చర్యలు ఏమి తీసుకోలేదన్నారు. ఇప్పటికి కూడా మదర్సా నిర్వాహకులు సొంత డబ్బులతో జీతాలు, రెంటులు మధ్యాహ్నం భోజనాలు భరించుకోవాల్సి వస్తుందన్నారు. బలహీన వర్గానికి చెందిన ముస్లింలే కావున వారికి అందించాల్సిన ఆర్థిక సహాయం అందించాల్సిందిగా ఎన్నో ఏళ్ల నుంచి కోరినప్పటికీ ఇప్పటికీ వారికి ఆ సహాయం అందలేదన్నారు.ఆర్థిక సాయం ప్రకటించి వారికి మద్దతుగా నిలిచిన జానీ బాయ్‌కి నిర్వాహకులు కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నాయకులు జానీ బాయ్, షానవాస్, ఎస్‌కె మస్తాన్, షాజహాన్, ప్రశాంత్ గౌడ్, సమీర్ పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు అండగా జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్



కరపత్రాలు పంచుతున్న దృశ్యం

జనసేన పార్టీ వ్యాపారస్తులకు అండగా ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని కాపు వీధిలో ఆయన జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను సూచించే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో కాపు వీధి పేరుకే ప్రసిద్ధి చెందిందని, అక్కడ సమస్యలు మాత్రం తిష్ట వేసుకొని ఉన్నాయన్నారు. రోడ్ల వెంబడి ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోయిందన్నారు. కాలువల్లో మురుగు తీసిన పాపాన కనిపించడం లేదని ఆరోపించారు. పలుచోట్ల సైడ్ కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతుందని విమర్శించారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని అంగన్వాడీలు ధర్నా చేస్తుంటే ప్రభుత్వం వాటిని పరిష్కరించకుండా కాలయాపన చేయటం సిగ్గుచేటన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తుంటే కనీసం వారికి జీతాలు పెంచాలనే ఆలోచన కూడా ఈ దుర్మార్గపు ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఎర్రజెండా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ



మాట్లాడుతున్న అరిగెల సాయి

సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా ఎన్నో ఉద్యమాలు చేసి విజయాలు సాధించిందని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి పేర్కొన్నారు. నెల్లూరుటౌన్ హాల్లో రీడింగ్ రూములో ఎఐటియుసి నగర కార్యకర్తల సమావేశం పి.జిలానీ ఖాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నెల్లూరు జిల్లాలో కార్మికోద్యమానికి పెద్దన్న పాత్ర వహించిన ఎఐ.టి.యు.సిని తిరిగి పూర్వ వైభవం తీసుకురావడమే మనందరి కర్తవ్యం అన్నారు. నిరంతరం ప్రతి కార్యకర్త పని చేసి సంఘటిత , అసంఘటిత రంగ కార్మికుల దగ్గరకు వెళ్లి ఎ.ఐ.టి.యు.సి చరిత్ర, పోరాటాలు, విజయాలు, తెలియజేసి వారిని ఎ.ఐ.టి.యు.సి లో సభ్యులుగా చేర్పించాలన్నారు.అందుకు సి.పి.ఐ నగర సమితి, శాఖా కార్యదర్శులందరు మీకు తోడ్పాటు అందిస్తుం దన్నారు. ఈ నెల లో ఏ.ఐ.టి.యు.సి నగర మాహాసభ ఘనంగా నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ మహాసభలో ఉత్సాహవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోనున్నామన్నారు. ఈ మహాసభను జయప్రదానికి కషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ నాయకులు వి.రామరాజు, నాయకులు వాటంబేటి నాగేంద్ర, షేక్.ముక్తియార్, కైలాస్ సతీష్, వనజమ్మ, సుబ్రమణ్యాం, ప్రత్యూష్, జి.తిరుమల, రమణారెడ్డి, సాయిలత పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కార్మికులు

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎండిఎం అధ్యక్షులు తమ్మిరెడ్డి రేవతి డిమాండ్ చేశారు. మిడ్డే మీల్స్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో మిడ్డే మీల్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రేవతి, శీనమ్మ, సుభాషిణి, నిర్వాహకులు రమణమ్మ, వసుంధర, శాంతి, మంజుల, శారద, సుజాత, వనమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పుష్కరించుకొని రేవతి మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకి భోజనం పెట్టాలని, లేకపోతే ఉద్యోగంలో నుంచి తొలగిస్తామంటూ నీ స్థానంలో ఇంకొకరికి నీ ఉద్యోగం ఇప్పిస్తామని సచివాలయ సిబ్బంది బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. గత రెండు నెలలుగా భోజన కార్మికులకు బిల్లులు మంజూరు చేయలేదని, దాంతో కార్మికులు ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



యూరియా షాపును పరిశీలిస్తున్న అధికారి

యూరియా తక్కువ మోతాదులో వాడాలి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వరి పైర్లపై యూరియాను తక్కువ మోతాదులో వాడాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని నరుకూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి వి.వి. శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఎ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసిన రైతులు యూరియాను తక్కువ మోతాదులో వాడాలన్నారు. యూరియా అధిక మోతాదులో వాడితే పైరు తెగుళ్లు, పురుగుల బారిన పడే అవకాశము ఉందని తెలియజేశారు.

నాటిన తర్వాత మొదట దపా గుళికలు యూరియాను వేసుకోవాలని, రెండోసారి, మూడోసారి నానో యురియాను స్ప్రే చేయాలని రాజ్ కుమార్ తెలిపారు. దాంతో పైరు తెగుళ్ల, పురుగులు, బారిన పడదని, అంతేకాక దిగుబడులు కూడా పెరుగుతాయని చెప్పారు. సాధారణ డిఏపికి బదులు నానో డీఏపీ ని వాడుకుంటే 750 రూపాయలు ఆధా చేసుకోవచ్చు అని తెలిపారు. రైతులకు 2-5 బ్యాగులు యూరియా రైతులకు ఇవ్వాలని సొసైటీకి సూచించారు. ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఐదు బస్తాల వరకు ఇవ్వాలని, ఆపై అవసరమైతే ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసేలా రైతులకు చెప్పాలని సూచించారు. సమావేశంలో ఏఎబి సభ్యులు, రైతులు, ఆర్‌బికె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'కోటంరెడ్డి'కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 1వ డివిజన్ 3,4వ మైల్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు లక్ష్మీ హైందవి,సాయి వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.టిడిపిని అత్యధిక మెజార్టీని గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి వారు అభ్యర్థించారు.